శ్రీ

పానీయకల్పవల్లి.

ఇది,

యస్. ఎ. టి. యమ్. శ్రీనివాసాచార్యులు
అయ్యవారలుగారి ప్రణీతము.

రాజమండ్రి బుక్కుసెల్లరు,
మానేటి సత్యానయ్యచే ప్రకటితము.

మొదటికూర్పు 1000 ప్రతులు.

కాకినాడ:

సరస్వతీ ముద్రాక్షరశాల న్ముద్రితము.

1913

 [వెల ¼ అణాలు.

విషయసూచిక.

ఉపోద్ఘాతము.

వైద్యసోదరులారా!

అనాది కాలమునుండియు సమస్తైశ్వర్యములతోఁ దులదూగుచుండు భారత మాతయందలి యాంధ్రదేశీయులగు ప్రాచీన వైద్యశిఖామణులు తమ వైద్యగ్రంథములలో పానీయములను గూర్చియంతగా నిదివరకెవరును వ్రాసియుండలేదు. ఈ పానీయములను ఆంగ్లేయులు సిరప్సు అనియు, మహమ్మదీయులు షర్బతులనియు, ఆంధ్రదేశీయులు పానకములనియు, చారులనియు వాడుదురు. వీటిని అనేక గ్రంథములను పరిశోధించియు, నానాదేశవాసులగు వైద్యశ్రేష్ఠుల యనుభవము నుండియు బాగుగ పరిశోధన చేసి వ్రాసితిమి. ఇందలిపానీయములను స్వయముగ చేసి వాటిగుణములను కనిపెట్టి ప్రచురించితిమి.

ఈ చిన్న పొత్తమునుఁ జదువు వారందరిందలి షర్బతులను పానముజేసి యనుభవించి గుణములను కనుగొని రోగవిముక్తులై సుఖియింతురుగాత? ఇందెవ్వియైన లోపములుండెనేని క్షీరనీరములను వేరుజేయు స్వభావముగల హంసవలె గుణముల నగ్రహించి లోపములను దయతో దెలియజేసిన కృతజ్ఞత నంగీకరించి పునర్ముద్రణమున సవరణఁజేసి ప్రకటించెదము.

ఇట్లు,

శ్రీమదళహరతిరుమల మాఢభూషి శ్రీనివాసాచార్యులు అయ్యవారులు గారు,

ఇన్నీస్పేట, రాజమండ్రి.

పానీయములను చేయుక్రమము.

పానీయములనేకవిధములు. కొన్ని పుష్పములు, కొన్ని ఫలరసములు, కొన్ని దుంపలు, వేళ్ళు, చెక్కలు, విత్తులు పత్రములు మొదలగువాటితో చేయుదురు.

గులాబీపూవులు, కల్వపూవులు, తామరపూవులు, మొదలగు షర్బతులను చేయవలసిన ఒకసేరునీళ్ళకు అర్ధసేరు పువ్వులరేకులను దెచ్చి నీళ్ళు మరుగునప్పుడందు పైరేకులను చేర్చి అర్ధసేరునీళ్ళకు మఱగించి దించి యుండుండు రేకులను బాగుగ పిసికి వడియగట్టి పిప్పిని పారవేయవలెను. పచ్చిరేకులయిన కషాయమునకు సమముగను. ఎండిన రేకులయిన రెండురెట్లును బనాసు చీనాచక్కెరనుగాని, కలకండనుగాని చేర్చి తేనెపాకముగ కాచి దించుకొనవలెను.

పాలసుగంధి, వట్టివేరు, కురువేరు మొదలగువాని షర్బతులను చేయవలసివచ్చిన సుగంధివేరు తెల్లనిబెరడునున్న వేళ్ళను చిన్నముక్కలుగా కోసియుం వలయునంత చేర్చుకొని మంచినీళ్లలో నాలుగుజాములు నానబెట్టి పిమ్మట బ్రాయిమీదనుంచి క్రింద మంటవేయుచు నాలుగింటనొకపాలు మిగులువరకు కాచిదించి బాగుగపిసికి వడియకట్టుకొనవలెను. ఆవడియకట్టిన కషాయమునకు రెండు రెట్లుగాని మూడురెట్లుగాని చక్కెరను చేర్చి తేనెపాకముగ కాచి దించవలయును.

కాఫీవిత్తులు, ధనియాలు బాదాము మొదలగు విత్తులను పానీయములుగా చేయవలసివచ్చిన, కాఫీవిత్తులను, ధనియా

లును వేయించి చూర్ణించియు, బాదంపలుకులను కలసల మరుగుచుండు నీళ్ళలో పైచూర్ణములను చేర్చి మూతవేసి యుంచి పది నిమిషములయిన పిదప వడియపోసి యందుచక్కెరను చేర్చి కొందరును, పాలనుగూడ చేర్చి కొందరును పానము చేయుదురు.

ఫలములను షర్బతులను చేయవలసిన దాడిమఫలము, కమ్లాఫలము, నిమ్మపండ్లు, మామిడిపండ్లు మొదలగువాని రసములను పిండి యారసములకు సమముగ చక్కెరను చేర్చి తీగెపాకముగ కాచి దించుకొనవలెను. ఈషర్బతులకు కొందరు రంగువచ్చుటకు చినాలరంగునుకూడ చేర్చుదురు. అదియంత శ్రేష్ఠతరముగాదు. నిలువయుంచవలసిన షర్బతులను తెల్లనిసీసాలలో భద్రపరచి యుంచుకొనుట లెస్స.

గ్రంథకర్త.

శ్రీయైనమః.

శ్రీలక్ష్మీహయవదనపరబ్రహ్మణేనమః.

శ్రీధన్వంతర్యైనమః.

పానీయకల్పవల్లి.

1. గులాబీ పానీయము.

గులాబీరేకులు 40 తులములు, శుద్ధజలము 48 తులములును ఒకకుండలోఁజేర్చి పొయిమీదనుంచి క్రిందమంటవేయుచు సన్ననిమంటమీద సగముజలముండువరకు కాచిదించి వడియకట్టి యందు 40 తులముల తెల్లచక్కెరను చేర్చి రెండు మూడు పొంగులు వచ్చువరకుకాచి గోరువెచ్చగనుండునపుడు 5 తులముల పన్నీటినిగూడచేర్చి శుభ్రమైన తెల్లని సీసాలలో కార్కుబిగించి భద్రపరచవలెను.

గుణము.

తులముమొదలు రెండుతులములవరకు అరసోలెడు శుద్ధోదకములోఁచేర్చి పుచ్చుకొనిన పైత్యప్రకోపమువలన వచ్చిన బలహీనతయు, కాకయు శాంతించును. అతిదాహము మానును:

2. కమలా షర్బతు.

తామరపూలరేకులు 1¼ పలములు నిర్మలోదకము 50 పలములును ఒకపాత్రలోఁ చేర్చి సగపాలుజలముండువరకు సన్న

నిమంటపైని కాచిదించి రేకులను బాగుగపిసికి పిప్పినిపారవైచి వడియకట్టి యాకషాయమున తెల్లచక్కెర 28½ తులములను చేర్చి తేనెపాకముగాకాచి గాజుసీసాలో భద్రపర్చవలెను. మాత్ర పలముమొదలు రెండుపలములవరకు వాడవచ్చును.

గుణము.

వేడివలనగలిగెడి తలనొప్పి, దగ్గు, పైత్యమువలనగలిగెడి వమనము, నరుకు దబ్బయందలివాపు, ప్రక్కవాపు, రొమ్ము ఎండిపోవుట, ముఖకాంతితగ్గుట, ఆయాసము మొదలగునవి హరించును.

3. రెండవవిధి.

ఎర్రతామరపూలరేకులు ఎండినవియైన 13 పలములు పచ్చివియైన 52 పలములును శుద్ధోదకము 25 పలములును పాత్రలోచేర్చి పైప్రకారము కాచి యందు చక్కెర 25 పలములనుచేర్చి తేనెపాకముగవండి సీసాలోచేర్చవలెను. మాత్ర ఒక పలము మొదలు $1\frac{1}{2}$ పలము వరకు వాడవచ్చును.

గుణము.

తలనొప్పి, పైత్యజ్వరము, పుల్లదబ్బయందలివాపు, స్త్రీల కుసుమరోగము, ఋతునూల మొదలగునవి హరించును.

4. కుముదా పర్బతు.

తెల్లకలువగాని, ఎర్రకలువగాని, నల్లకలువగాని, పచ్చిరేకులు52 పలములు, శుద్ధజలము 25 పలములును చేర్చిసగము

మిగులువరకు కషాయమునుగాగాచిదించి వడియకట్టియాకషాయమున 25 పలముల చీనాచక్కెరమచేర్చి మధుపాకముగ వండి సీసాలో భద్రపరచవలెను. మాత్ర రెండుపలములు మొదలు మూడుపలములవరకు వాడవచ్చును.

గుణము.

తెల్లకుసుమకు తెల్లకల్వపూలషర్బతును, ఎర్రకుసుమకు ఎర్రకల్వపూలషర్బతును, నల్లకుసుమకు నల్లకల్వపూలషర్బతును, పైప్రకారము వాడిన స్త్రీల కుసుమరోగములన్నియు హరించును.

ఎర్రకల్వపూలషర్బతును మూర్ఛలు అపస్మారములు పైత్యోన్మాదములు మొదలగువారికిచ్చిన నివారణముచేయును.

౫. బదరీకుసుమ పానీయము.

గంగరేగిపూవులు 3 పలములు 30 తులముల శుద్ధజలములో చేర్చి పొయిమీదనుంచి సన్ననిమంటవేయుచు సగము మిగులువరకు కాచిదించి యందు 15 తులముల చీనాచక్కెరనుచేర్చి తేనెపాకముగవండి సీసాలో భద్రపరచి యుంచేది.

మాత్ర అరతులము మొదలు తులమువరకు వాడవచ్చును.

గుణము.

రక్తమండలి యుష్ణము, రొమ్మునొప్పి, పొడిదగ్గు, పొక్కులు, జిహ్వారోగములును హరించును.

6. కమలాఫలపానీయము (కమలాఫలషర్బతు)

కమలాఫలములను బాగుగపండిన వానినిదెచ్చి పైచర్మమును లోపలినరములను విత్తులను తొలగించి రసమును పింగాణిలోపిండి సమపాలు చక్కెరనుచేర్చి తేనెపాకముగకాచి యందు సేరుకు ౫ తులముల పన్నీరును రెండుతులముల యేలకి చూర్ణమునుచేర్చి సీసాలో భద్రపర్చవలెను.

మాత్ర తులముమొదలు రెండు తులములవరకును వాడవచ్చును.

గుణము.

విరేచనమగును. అరుచిని బోనడచును. రక్తమును శుభ్రపరచును. కన్నులకు చల్వచేయును.

7. కపిత్థపానీయము (వెలగపండ్లషర్బతు)

బాగుగచెట్టును పండిన వెలగపండ్లలోని గుజురు 50 తులములు శుద్ధజలము 52 పలములును ప్రాయిమీదనుంచి సలసల మరుగుచుండునప్పుడు నాల్గింట మూడుపాళ్ళుకుమరగనిచ్చి దించి బాగుగ పిసికి యందలిపిప్పిని నరములను విత్తులను పారవైచి వడియకట్టి యాకషాయమున 52 పలముల తెల్లచక్కెరనుచేర్చి తేనెపాకముగ కాచి సీసాలలో భద్రపరచవలెను.

మాత్ర రెండుతులములు మొదలు మూడుతులములవరకు వాడవచ్చును.

గుణము.

అతిదాహము, పైత్యోద్రేకము, రక్తమంచలి యుష్ణము, అరుచి, సిరఘుపోట్లు, తలనొప్పి, విషదోషములు, రసము పాషాణములు మొదలగువాని యుపయోగములవలన కలిగెడి అపాయములు మొదలగునవి హరించును. విరేచనముచేయును. జిహ్వాదోషములను తొలగించును. కన్నులకు చల్వచేయును. మేహశాంతిజేయును.

8. జంబీరఫల పానీయము (నిమ్మపండ్లషర్బతు)

నిమ్మపండ్లరసము, గంగరేగుపండ్లరసము, చింతకాయలరసము పుల్లదాడిమ ఫలములరసము. తియ్యదానిమ్మపండ్లరసము దినుసుకు 13 పలములవంతున అన్నిటినొక పాత్రలో చేర్చి పిసికి వడియకట్టి దానిలో తెల్లపంచదార 13 పలములను చేర్చి పొయ్యిమీదనుంచి యొకపొంగురాగా నేదించి తిరుగ వడియకట్టి పొయ్యిమీదనుంచి యందు అగరుచెక్కచూర్ణము రెండువరహాలయెత్తు పిస్తాపప్పు మీదిశౌరము రెండున్నరవరహాలయెత్తు మూర్ణమును షర్బతులోచేర్చి మధుపాకముగ కాచిదించి సీసాలలో భద్రపర్పవలెను.

మాత్ర వకటిన్నర తులము మొదలు రెండున్నరవరకును వాడవచ్చును. రెండు వేళల యివ్వవచ్చును.

గుణము.

పైత్యకాక, మేహకాక, కాస, రక్తకాస, శ్వాసయు

హరించును. నల్లగుండెకు, హృదయమునకు, అన్నాశయము నకును బలమిచ్చును. పైత్యమువల్ల గలుగు మంట, అరోచక మును పోగొట్టును. విషజ్వరములను హరించును. కైపువస్తు వులను వాడుకచేయువారికి యితరౌషధములు పనిచేయనివే ళల యీషర్బతును వాడవచ్చును.

9. నారంగఫలపానీయము. (మాదీఫలషర్బతు)

మాదీఫలములోని పీచు మెత్తనయిన తెల్లనిపదార్థము 13 పలములు, మంచినీళ్లు ఒకపడి (మూడు అర్ధసేరులు) బాగుగా కాచిన గట్టితేనె 13 పలములు.

చేయువిధానము.

పై మాదీఫలపుపీచును శుద్ధోదకమున ఒకదినము నానబెట్టి మరునాడు కాచి మూట రెండుపాళ్ళు యిగిరినతరువాత దించి వడియకట్టి దానిలో తేనెనుబోసి పానీయపాకముగ కాచిదించి సీసాలో భద్రపరచి యుంచవలెను. మాత్ర 1½ తులముమొదలు రెండుతులములవరకు నుపయోగించవచ్చును.

గుణము.

హృదయకమలము, అన్నకోశముకు బలపరచును. రక్తమును శుభ్రపరచును. అరుచిని బోనడచును. పైత్యమును హరించును. కాలవిరేచనము జేయును.

10. మరియొకవిధము.

మాతీఫలరసము 6 పలములు (గావుజుబాన్ ద్రావక
ము) 7½ పలములు చీనాచక్కెర 7½ పలములు కుంకుమపూ
వు పావుతులమును.

చేయువిధి.

గావుజుబాన్ పానీయములో చీనాచక్కెరను చేర్చి కా
చి పైతెట్టెను దీసి పారవైచి ముదరపాకములో మాతీఫలర
సమును చేర్చి రెండుమూడుసారులు పొంగినపిదప దించి కుం
కుమపూవును పన్నీరుతో మదించి పైమర్బతులో చేర్చి బా
గుగ కలిపి కారుక్గల సీసాలలో భద్రపర్చవలెను. మాత్ర
ఒక పలము.

గుణము.

నికారికలు, మేహకారకములు, పైత్యములను తొలగించు
ను. ఆహారకోశము గుండెకాయలను బలపరచును. మెదడును
సమశీతోష్ణముగ నుంచును. కన్నులకు చలవజేయును.

11. అంజూరాపానీయము.

సీమమేడి లేక అత్తిపండ్లు వీ 1 సెనగలు వీ ½ శుద్ధిచేసి
౯ తేనె వీ 1 చలవమిరియాలు తు ½ లవంగాలు తు ½ యా
లుకులు ½ దాలిచిని తు ½ జటామాంసి తు ½ సన్నరాష్ట్రిం
తు ½ కుంకుమపువ్వు ½.

చేయువిధము.

సెనగలను $4\frac{1}{2}$ సేరుల శుద్ధజలములో వేసి ప్రొయిమీద నుంచి క్రింద మంటవేయుచు మూటనొకపాలుగ కాచి దించి బాగుగ పిసికి పిండి వడియకట్టిన కషాయములో మేడి పండ్లను చేర్చి యుడికించి దించి బాగుగ పిసికి వడియకట్టి యుంచి యందు తేనెను బోసి ప్రొయిమీదనుంచి క్రింద సన్నముగ మంటవేయుచు పైవస్తువులను బాగుగ చూర్ణించి ఒకదానివెనుక మఱియొకచూర్ణమును చేర్చుచు లెస్సగ కలియబెట్టి దించవలెను. పిమ్మట కుంకుమపూవును పన్నీటితో నూరి పైపాకమునజేర్చి కలియబెట్టి జాడీలలో భద్రముచేయవలెను. మాత్ర పలం $\frac{3}{4}$ మొదలు పలమువరకు వాడవచ్చును.

గుణము.

శక్తిపుష్టి, వీర్యవృద్ధి, పటుత్వమును గలిగించును. గుండెకాయకు బలమిచ్చును. బుద్ధిని వికసింపజేయును. మూత్రకోశము, నడుము, వెన్ను మొదలగువానికి బలమిచ్చును. వాని యందలి రోగములను హరించును.

12. ద్రాక్షాఫలపానీయము.

పచ్చిద్రాక్షపండ్లు 20 ఫలములు ఎండిన సీమఅత్తిపండ్లు 16 ఫలములును ఆకుపళ్ళు లేక తొమ్మిదిసేర్ల నీళ్ళలో వేసి ప్రొయిమీదనుంచి సగపాలు మిగులువరకు కాచి దించి స

న్నని శుభ్రమైన తెల్లని వస్త్రములో బోసి మూటవలె గట్టి వ్రేలాడగట్టి దిగువ నొకపాత్రముసుంచిన తేటనీరు వడియును. ఆ తేటనీటియందు 10 పలములు చీనాచక్కెరను చేర్చి పానీయపాకముగ కాచి కారుక్కుగల సీసాలలో సేకరించవలెను. మాత్ర ఒకపలము మొదలు 1½ పలము వరకు.

గుణము.

హృదయము, నల్లగుండెలయందలి యుష్ణమును తొలగించును. పైత్యహారముజేయును. గుండె ఆదురును బోనడచును. రక్తమును శుభ్రపరచి వృద్ధిచేయును. శుక్లమును వృద్ధిచేసి గట్టిపరచును.

13. చూతఫలపానీయము. (మామిడిపండ్లషర్బతు)

బాగుగపండిన తియ్యని నారలేని మామిడిపండ్లరసము 19 పలములు కలకండ 5 పలములు నీళ్ళుకలియని ఆవుపాలు 1) పలములు, యాలకులు, చలవమిరియాలు, దాలిచిని, కుంకుమపువ్వు, పచ్చకర్పూరము, జాజికాయ యివి దినుసుకు పావుతులము.

చేయుపద్ధతి.

మామిడిపండ్లరసము పాలును ఒకపాత్రలో చేర్చి పొయిమీద నుంచి పొంగి పాయిలో పడకుండ సన్నని మంట

పై కాచుచు మూఁడుపాంగులు వచ్చినపిదప దించి వడియూక
ట్టి యందు కలకండను చూర్ణముగావించి చేర్చి షర్బతు
పాకవిధిగ కాచి దించి యందు పైదినుసులను చూర్ణించి
వరుసగ చేర్చి బాగుగ కలియబెట్టవలెను. కుంకుమపువ్వు ప
చ్చకర్పూరము కస్తూరియు పన్నీటితో మర్దించి పైపాలు
నందుచేర్చి కలిపి సీసాలయందు భద్రపరచి యుంచవలెను.
మాత్ర $1\frac{1}{2}$ పలము మొలుద 3 పలములవరకు వాడవచ్చును.

గుణము.

నపుంసకత్వముపోవును. గ్రహణిరోగము, క్షయ, కాస,
శ్వాస, అరుచి, ఆమ్ల, పైత్యము, రక్తపైత్యము, పాండురోగ
ములను బోనడచును. విరేచనముజేయును.

14. లశునపానీయము. (ఉల్లిషర్బతు)

తెల్లగనుండు నీరుల్లిగడ్డలు వీ 1 ను దంచి రసమును త
సమునకు రెండురెట్లు శుద్ధిచేసిన మేలయిన తేనెయు నొక
పాత్రమున జేర్చి ప్రొయిమీదనుంచి సన్నముగ మంటవేయు
చు షర్బతుపాకముగ వచ్చునప్పుడు దించి యందు యాలకు
లు, లవంగాలు, చలవమిరియాలు, కుంకుమపువ్వు, పచ్చక
ర్పూరము దినుసుకు అరతులమువంతున చూర్ణించి చేర్చవ
లెను. కుంకుమపువ్వు, పచ్చకర్పూరమును పన్నీటితోనూరి
యందుచేర్చి కారుక్-గల సీసాలో భద్రపరచి యుంచవలె

సు. మాత్ర ముప్పావుతులము మొదలు తులమున్నరవరకు వలెను. రాత్రి భోజనానంతరమున సేవించవలెను.

గుణము.

ఇంద్రియము అధికముగ నూరును. రమించిన పిదపగలిగెడి బలహీనత, ఆయాసము సోమరితనమును తొలగించును. శీతలదేహులకిది మిక్కిలి ప్రయోజనకారి. సంయోగానంతరమున నీళ్లు తాగెడివాడుక అనేకులకుగలదు. అది పెక్కురోగములను పుట్టించుటకు ముఖ్యకారణము. అట్టివారి కీపానీయము మిక్కిలి మేలుజేయును. బలమిచ్చును.

15. నీపాదిపానీయము. (నేలతాడిపర్బతు)

పచ్చినేలతాడిగడ్డలు, పచ్చి నేలగుమ్మడుదుంపలు, రేనుగపల్లేరుకాయలును దినుసుకు అర్ధసేరువంతున దంచి యాకలక్రమును ఒకపడి శుద్ధజలమునచేర్చి భాండమును ప్రాయిమీదనమర్చి మూట నొకరెండుపాళ్లు మిగులువరకు కాచి దించి వడియకట్టి యాకషాయమున 10 పలముల కలకండచూర్ణమును చేర్చి పానీయపాకముగ కాచి దించునప్పుడొక తులము పొంగించిన పటికచూర్ణమును చేర్చి బాగుగ కలిపి సీసాలో భద్రపరచవలెను. రాత్రి భోజనానంతరమున నొక తులము పానీయమును పేరున్నర ఆవుపాలలో చేర్చి పానము చేసిన వీర్యము స్తంభించును.

16. శిగ్రుపుష్పపానీయము (ములగపూలపర్బతు)

పావుసేరు ఆవుపాలు, చారెడు ములగపూవులు, తులము కలకండ.

చేయుక్రమము.

పాలను కళపెళ కాగనిచ్చి యందు పై ములగపూలను చేర్చి యుడికించి దించి బాగుగ పిసికి పిప్పిని పారవైచి యందు కలకండచూర్ణమును చేర్చి రెండుపొంగులు రానిచ్చి దించి యుదయమున సేవించేది. పిమ్మట లేతదగు ములగాకును పిడికెడు దెచ్చి కాడలు యీనెలును తొలగించి వేడియన్నముమీద వేసి యాయన్నముతో కల్పి భక్షించేది. పథ్యం ఉసురుకాయలు, నూనె, గుమ్మడు, ఆవ, బచ్చలి వగయిరాలు కూడదు.

గుణము.

నపుంసకునికి పుంస్త్వము గలుగును. ఇంద్రియపాటవత చేకూరును.

17. బదరీఫలపానీయము. (రేగుపండ్లపర్బతు)

పెద్దరేగుపండ్లు (గంగరేగుపండ్లు) 13 పలములు, నిర్మలోదకము 2 పళ్ళు (మూడుసేర్లు) తెల్లని చీనాపంచదార 26 పలములు.

చేయువిధము.

పండ్లలో విత్తులను తీసి పారవైచి పండ్లను శుద్ధజలము లోనుంచి ప్రాయిమీద బెట్టి క్రింద సన్నముగ మంటవేయు చు మూటనొకపాలు నీళ్ళు మిగులువరకు కాచి దించి చేతి తో పండ్లను బాగుగ పిసికి పిప్పిని పారవైచి కషాయము వ డియగట్టి యాకషాయమున చక్కెరనుచేర్చి పానీయపాకము గ కాచి దించి సీసాలో సేకరించవలెను. మాత్ర తులమున్నర మొదలు 2 తులములవరకు.

గుణము.

చిడుముకురుపులు హరించును. పొడిదగ్గు, రొమ్మునొప్పి, శిరోవాతము, నేత్రదాహము, అరికాళ్లు, అరచేతులు, మంట మొదలగునవి హరించును. రక్తమందలి యుష్ణతీవ్రము హరిం చి సమముగనుండును, అరుచినిబోగొట్టును.

18. అమలక పానీయము (ఉసిరికషర్బతు)

బాగుగముదిరిన ఉసిరికాయలు రెండుసేరులు, తేనె అరవీ శ, కలకండ అరవీశ.

చేయువిధము.

ఉసిరికపండ్లలోని విత్తులను తొలగించి పారవైచి ఫలము లను శేరున్నర శుద్ధోదకమున చేర్చి పాత్రను ప్రాయిమీదనుంచి మూటనొక పాలుకు కాచి దించి బాగుగ పిసికి పిప్పినిపారవై చి కషాయమును వడియగట్టి యందు కలకండ చూర్ణమును

చేర్చి పాకమువచ్చునపుడు తేనెనుగూడాచేర్చి పానీయపాక ముగకాచి దించి సీసాలో సేకరించవలెను. మాత్ర తులము మొదలు రెండుతులములవరకు వాడవలెను.

గుణము.

అరుచినిజోగొట్టును, కాలవిరేచనమునుజేయును, రక్తమును శుద్ధిపరచును, హృదయమునకుబలమిచ్చును.

19. అలుబుకారాపానీయము (అల్బకారీపర్బతు)

తొక్కు, విత్తులు మొదలగువానిని తొలగించినీళ్లలోనానవే సినపిమ్మట నన్నని శుభ్రమగు వస్త్రమునగట్టి వ్రేలాడదీసిన సారము 24 తులములు, అట్లనేచేసిన చింతపండు తేటనీరు 2 తులములు శుద్ధిచేసి సీమతెగడచూర్ణము బనపుసా యివిగిను ముకు 5 తులములు, 25 పలములచీనాచక్కెర.

చేయువిధము.

సీమతెగడచూర్ణము బనపుషాయున్ను కిత్తనారగుడ్డను ముడివేసి ఒకటిన్నర పడినీళ్లువేసి అరపడినీళ్లకుకాచి కాచునప్పు డు మూటను తెడ్డుతో బాగుగ రాచుచు దించి పై అలుబుకా రాసారము, చింతపండుసారమునుగూడ జేర్చియందుచక్కెర ను చేర్చి పానీయపాకముగ కాచి నురుగుమతీసి తొలగించి చల్లారినపిదప పింగానీయందుంచవలెను. అందుశుద్ధిచేసిన మ హాకూడా కుంకుమపువ్వు దినుసుకు రెండు వరహాలయెత్తును చే ర్చవలెను. మాత్ర ½ తులము మొదలు తులమున్నరవరకు,

గుణము.

చలువ బోగొట్టునుకాలవిరేచనము చేయును, జిహ్వాదోషములను గొట్టును, పైత్యములనుహరించును.

20. సూనాదిపర్బతు.

పైపొరను తీసి తొలగించిన అతిమధురము 2½ పలములు, దోసవిత్తులు ధనియాలు బొడ్డుపావిలివిత్తులు మేడిపండ్లవగరుజున్ను యివిదినుసుకు 1 పలం, చక్కెర 15 పలములు.

చేయువిధము.

చక్కెరగాక మిగిలిన వస్తువులను నలియగొట్టి రెండుపళులేకమూడుసేరులు నీటిలో నొకపగలంతయు నానవేసి పొయిమీదనుంచి మూటనొకపాలుగకాచి దించిబాగుగపిసికివడియగట్టి యాకషాయములో చక్కెరను చేర్చి కాచి పాకమును జూచి దించుకొనవలెను. మాత్ర 2 తులములు మొదలు 3 తులములవరకు వాడవచ్చును.

గుణము.

దగు, ఎగశ్వాస, నీరుచురుకు, కట్టు మొదలగునవి హరించును.

21. నారింజపానీయము.

బాగుగపండిన తియ్యని నారింజపండ్లను వొలిచి లోపలితొవలను పిండివరసము 15 పలములు, తెల్లచక్కెర 15 పలము

లు. జీలకర 5 తులములు తేనె 15 తులములు, శుద్ధజలము 15 తులములును.

చేయువిధము

శుద్ధజలమును నారింజరసమును పాత్రిలోబోసి ప్రాంయి మీదనుంచి మూడుపాంగులు వచ్చినపిమ్మట చక్కెరనుచేర్చి షర్బతు పాకముగవండి యందు తేనెను జీలకరచూర్ణమును చేర్చి పానీయపాకముగ వచ్చుట జూచి సీసాలో భద్రిపరచవలెను. మాత్రి తులముమొదలు రెండుతులములు.

గుణము.

నికారికలు, దేహతాపములు, అరుచి, అగ్నిమాంద్యము నుబోనడచును. తలపోట్లు చిడుము దద్దురులు మొదలగు చర్మరోగములను బారదోలును.

22. తింత్రిణీపానీయము.

ఊట్లు, పిక్కలును తొలగించిన క్రొత్తచింతపండు 10 పలములు, శుద్ధోదకము మూడుతవ్వలు (40 పలములు) ఎర్రికలకండ 20 పలములు.

చేయువిధము.

శుద్ధజలములో చింతపండును వేసి బాగుగ పిసికి పిప్పినిపారవైచి కలకండను చేర్చి పాయిమీదనుంచి పానీయపాకముగవచ్చినపుడు దించి జాడీలోనుంచవలెను. మాత్రి ఒకటిన్నర తులము మొదలు తు 3 వరకు.

గుణము.

పైత్యకాక, చర్మరోగము మొదలగునవి హరించును. కాల విరేచనమగును. అన్నకోశమును దృఢపరచును.

23. నక్కేరుపండ్లపర్బతు.

10 పలముల నక్కేరుపండ్లు తెచ్చి 10 పలముల శుద్ధోదకము నచేర్చి మూటరెండుపాళ్లు మిగులునట్లు కాచి దించి బాగుగపిసి కి పిప్పిని పారవైచి కషాయమునకు సమము తెల్లచక్కెరను చేర్చిలేతపాకముగ కాచిదించవలెను. మాత్రి తు 1 మొదలు తు లములన్నర వరకు.

గుణము.

పొడిదగ్గునుగొట్టును. శైత్యరోగమును బారదోలును. వీర్యవృద్ధి, భోగశక్తియు గలిగించును.

24. దాడిమఫల పానీయము.

బాగుగపండిన పుల్లని దానిమ్మపండ్లను వొలిచి లోపలివి త్తులను గుడ్డలోమూటకట్టి బాగుగ పిసికి రసము నొకపింగాని లోపిండవలెను. 10 పలముల రసమునకు అరతులంయాలకిపండ్ల లోవిత్తులు తవాక్షీరి తు 1, పచ్చకర్పూరం 4 చిన్నములు, కుంకుమపువ్వు 6 చిన్నములును 4 తులముల పన్నీటితో మర్దించవలెను.

చేయువిధము.

అరవీసెడు కలకండను చూర్ణించి సోలెడు నీళ్లలో చేర్చి ప్రొయిమీదనుంచి రెండుపొంగులు వచ్చినపిమ్మట పైదాని నిమ్మపండ్లరసమును పన్నీటికలుపును చేర్చి దించి శుభ్రముగుసీసాలో చేర్చవలెను. మాత్ర ఒకటిన్నర తులము మొదలు తు 2 వరకు.

గుణము.

కడుపుకలికివేవిమి, పైత్యకాక, పైత్యవికారము, పిత్తజ్వరములను హరించును. వడగొట్టినవారికిచ్చిన వడతీరును. అరుచి, అగ్నిమాంద్యములను తొలగించును.

25. నిమ్మపండ్లపర్బతు.

బాగుగపండిన పెద్దవియగు పచ్చని పాలకొల్లు నిమ్మపండ్లను ముప్పదింటిని రసమొకపింగానిపాత్రయందు పిండి యందు చిదిమిన జీలకరను పైరసముతో లెస్సగనూరి తెల్లచక్కెర 30 పలములు, అల్లపునిజరసము 15 తులములు, తేనె 25 తులములు శుద్ధజలము 7 పలములు కలిపి మూడు పొంగులు వచ్చువరకుకాచి ప్రొయిమీదనుండగనె మిగిలిన నిమ్మపండ్లరసమును చేర్చిదించి వెంటనే వడియకట్టి సీసాలో భద్రపరచవలెను. మాత్ర రెండుతులములు మొదలు మూడు తులములవరకు.

గుణము.

దారుణపైత్త్యములు, మేహకాక, అరుచి, దాహము, నోటి యిగురు, కంపు మొదలగు వానిని బోనడచును. కండ్లకును, కపాలమునకును చలువజేయును. పాదదాహము, నేత్రదాహము హరించును.

26. కర్జ్యూజా షర్బతు.

లెస్సగపండిన కరిపుచ్చకాయలలోని విత్తులను తొలగించి ఎర్రని గుజ్జునుతీసి గుడ్డను మూటకట్టి యొకపాత్రలోనుంచి చేతితో బాగుగరుద్ది రసమునుపిండి యుంచవలెను. ఆరసము 20 పలములు, తెల్లచక్కెర 30 పలములు, పన్నీరు 20 పలములును ఒక పాత్రలో చేర్చి ప్రొయిమీదనుంచి 4, 5 పొంగులు వచ్చువరకు కాచి వడియకట్టి సీసాలలో బోసి బిరడాలచే బిగించవలెను. మాత్ర ఒకటిన్నర పలము మొదలు 3 పలములు.

గుణము.

దారుణమేహములు, మేహకాకలు తగ్గును. దాహముకట్టును అరుచినిబోగొట్టును.

27. పల్లేరు షర్బతు.

చిరుపల్లేరు సమూలమును తెచ్చి నీళ్ళలో బాగుగకడిగి రోటిలోలెస్సగదంచి రసముపిండి వడియకట్టవలెను. ఆరసము 20 పలములు, చీనాచక్కెర వీ 1. శుద్ధిచేసినతేనె 20 పలాలు.

చేయువిధము.

అన్నిటి నొకపాత్రలోఁ జేర్చి పానీయలేహ్యపాకముగ కాచి దించియుంచవలెను. మాత్ర 1 పలముమొదలు 2 పలములవరకు.

గుణము.

శర్కరమేహము, అశ్మరీ, నీరుకట్టు, నీరు చురుకు, మూత్రాఘాతము మొదలగువాని బోనడచి భోగశక్తి నిచ్చును.

28. సునాముఖీ పానీయము.

1 పలము సునాముఖీ ఆకును 5 పలముల నీళ్ళలోఁ వేసి పొయిమీదనుంచి మూట నొకపాలు మిగులునట్లు కషాయమును కాచి వడియకట్టవలెను. ద్రాక్షపండ్లు 5 పలములు వేడి కషాయమునచేర్చి బాగుగ పిసికి పిప్పిని పారవేసి తిరుగ వడియకట్టుకొని యందు 15 పలముల కలకండను చేర్చి పానీయపాకముగ కాచి దించవలెను. 1 తులము కుంకుమపువ్వు ను పన్నీటితో నూరి యందుచేర్చి సీసాలో భద్రపర్చవలెను. మాత్ర తు 1 మొదలు వకటిన్నరవరకు వాడవచ్చును.

గుణము.

విరేచనము జారీచేయును. శరీరమును తేలికపరచును. జీర్ణశక్తి నిచ్చును.

29. పుదీనా పర్బతు.

పుదీనాఆకు పసరు పాలు నిమ్మపండ్లరసం సగముపాలు పంచదార కెక్కర వకపాలు.

చేయువిధము.

పయి పసరును రసమును కలిపి పొయిమీదనుంచి కాచునపుడు కొంచెము కొంచెముగా చక్కెరను చేర్చుచు విడువకుండ తెడ్డుతోగాని అబకతోగాని కలుపుచుండవలెను. పంచదార అంతయు చేర్చిన పిమ్మట లేపాకముగా వచ్చునపుడు దించి సీసాలో భద్రపర్చవలెను. మాత్ర 1 తులము మొదలు రెండు తులములువరకు.

గుణము.

అన్నహితవును పుట్టించును. శైత్యమును తొలగించును. నులిపురుగులను గొట్టును. పేగులరచుట, అపానవాయువులు విడుచుట మొదలగునవి మానును. ఎక్కిళ్ళు తగ్గును. నల్లగుండె అన్నాశయములను బలపరచును. కండ్లకుచలవచేయును.

30. శీకాయ షర్బతు.

మూడుపలములు శీకాయకు 5 పలములశుద్ధోదకము పది పలముల చీనాకలకండ, ఒకపలము జీలకర.

చేయుపద్ధతి.

శీకాయకును శుద్ధజలము నొకపాత్రలోచేర్చి ప్రొయిమీదనుంచి క్రిందమంటవేయుచు నుడికించి దించి బాగుగపిసికి పిప్పినిపారవైచి వడపోసిన కషాయమును తిరుగప్రొయిమీదనుంచి కలకండను చేర్చి లేబాకముగ కాచి, జీలకరను మెత్త

గనూరి యందు చేర్చిదించి సీసాలో భద్రపరచవలెను. మాత్ర కు 1 మొదలు తులమున్నరవరకు.

గుణము

అన్నమందిష్టతగలుగును. పైత్యముహరించును. శ్లేష్మమును గొట్టును. విరేచనముచేయును. కపాలమందలి యుష్ణమును తొలగించును.

31. ఏలాది పానీయము.

ఏలకికాయలలోనివిత్తులు, చందనము, వుసిరికెవరుగు, ధనియాలు, లవంగాలు, చలవమిరియాలు, దాల్చిని.

చేయుపద్ధతి.

పైదినుసులను దినుసుకు రెండున్నర పలములవంతున బాగుగ నలియగొట్టి రెండుపళ్లు మంచినీళ్ళలో ఒకనాటి రాత్రియంతయు నానబెట్టి మరునాడు ప్రొయిమీదనుంచి మూడింటనొకపాలుగ కషాయమును కాచిదించి లెస్సగపిసికి వడియగట్టి యందు 20 పలముల చీనాకలకండను చేర్చి తిరుగ పొయిమీదనుంచి 1 పొంగురాగానె దించుకొని వడియకట్టి మరలకాచి లేహాకముగావచ్చునపుడు దించవలెను అందు తు 1 పచ్చకర్పూరము తు 1 కుంకుమపువ్వును పన్నీటితో నూరి చేర్చి సీసాలలో భద్రపరచవలెను. మాత్ర తులము మొదలు రెండుతులముల వరకు వాడవచ్చును.

గుణము.

పిత్తజ్వరము మేహముజ్వరములు, నికాహికలును హరించును. శుక్లము స్తంభించివృద్ధిచేయును. కాలవిరేచనము చేయును.

32. రత్నపురుష పానీయము.

రత్నపురుష మొక్కలు 10 పలములు శుద్ధోదకము 15 పలములు చీనాకలకండ 30 పలములు కుంకుమపువ్వు 1 పలము పచ్చకర్పూరము రెండుతులములు.

చేయుపద్ధతి.

కాయలు పువ్వులు వేళ్లు మొదలగువానితోపచ్చివి తెచ్చి బాగుగ నీళ్లతోకడిగినవి 10 పలములును దంచినముద్దయును శుద్ధోదకము 15 పలములు నొకపాత్రలోచేర్చి పొయిమీద నుంచి మూటనొకపాలుగ కషాయమును కాచి దించి వడియపరచిన కషాయమును తిరుగపొయిమీదనుంచి కలకండను జేర్చి తేనెపాకముగ కాచి దించి యందు పచ్చకర్పూరమును కుంకుమపువ్వును పన్నీటనునూరి జేర్చి సీసాలోభద్రపరచవలెను. మాత్ర తు 1 మొదలు రెండుతులములవరకు వలయునన్ని ఆవుపాలుతోచేర్చి పుచ్చుకొనవలెను.

గుణము.

శుక్లనష్టము కట్టును. వీర్యవృద్ధి చేయును. స్తంభించును వమనమునిల్వకుండుట కాళ్ళుతీత అరికాళ్ళు అరచేతులుమంట మొదలగునవి హరించును. భోగశక్తి యధికము చేయును.

౬౩. రేలగుజ్జు షర్బతు.

బాగుగ పండిన పొడుగాటి రేలపండ్లలో గుజ్జు విత్తులు తీసిన ద్రాక్షపండ్లు యివి దినుసుకు 8 పలములు, కాచాకు పసరు కాశినయాకు పసరును దినుసుకు 7 న్నర పలములు. తెల్లచక్కెర 1 పలము.

చేయుపద్ధతి.

పైరెండు పసరుల నొకటిగచేర్చి సారమంతయు వచ్చువరకు లెస్సగ పిసికి వడియపరచి పంచదారను చేర్చి పొయి మీదనుంచి తేనెపాకముగ వచ్చునప్పుడు దించి సీసాలలో భద్రపర్చవలెను.

మాత్ర 2 పలములు మొదలు రెండున్నరవరకు వాడవచ్చును.

గుణము.

మలబద్ధమును గొట్టును. హృదయము మెదడు వీనికి బలమిచ్చును. ప్రేగులు నులుమునట్లు చేయుబాధలను తొలగించును.

34. సుగంధి పానీయము.

పచ్చిపాల సుగంధివేరు 15 పలములు గులాబీపూల రేకులు 5 పలములు, నాగకేసరములు 2 పలములు, యేలకికాయలు 2 పలములు, శొంఠి పావుతులము జాపత్రి పావుతులం తాళిసపత్రి పావుతులం ఆకుపత్రి అరతులం శతావరి 1 పలము.

చేయుక్రమము.

పై దినుసులను లెస్సగ నలియగొట్టి రెండుశేరుల శుద్ధోద కమునజేర్చి పావుసేరునీళ్ళకు కషాయమునుకాచి యందు పంచదారను చేర్చి యొక పొంగువచ్చునపుడు దించి వడపోసి శుభ్రమగు సీసాలోజేర్చి యుంచవలెను.

మాత్రి తు ౨ లు మొదలు 3 తులములవరకు సేవించు వచ్చును.

గుణము.

మేహావ్రణములు, చర్మవ్యాధులును హరించును. శరీరపుష్టి కాంతియు నిచ్చును.

35. పిరంగిచెక్క పర్బతు.

పచ్చిదిగాని ఎండినదిగాని పిరంగిచెక్క 40 పలములు, ఏలకికాయలలోని విత్తులు 1 పలము, లవంగాలు 1 పలము, ఆకుపత్రి 1 పలము, సెవ్యం 1 పలము శొంఠి, 1 పలము, పిప్పళ్లు 1 పలము, మిరియాలు 1 పలము, పిప్పలికట్టె 1 పలము, జాజికాయ 1 పలము, జాపత్రి 1 పలము, చిత్రమూలము 1 పలము.

చేయుక్రమము.

పైవస్తువులను బాగుగ చితకగొట్టి 5 పళ్ళ నీళ్ళలో చేర్చి రాత్రియంతయు నానబెట్టి మరునాడు పొయిమీద నుంచి సేరునీళ్ళకుదించి లెస్సగపిసికి పిప్పినిపారవైచి వడియుపరచిన కషాయమున 40 పలముల పంచదారను 20 పల

పలల తేనెయు చేర్చి 3-4 పొంగులు వచ్చువరకు కాచి దించి వడపోసి సీసాలో భద్రపర్చవలెను.

మాత్ర పూటకు తులంమొదలు రెండు తులముల వరకు.

గుణము.

తెరుణరోగములుపోవును. రక్తముసు శుభ్రపరచును. నరములకు బలమిచ్చును. శెగ, సవాయి రోగములను హరించును.

36. భూశర్కర పానీయము.

పచ్చిభూశర్కరను తెచ్చి దంచిన రసమునుగాని, యెండిన నంపల కషాయమునుగాని వడియకట్టి దానికి చీనాకలకండను అరవీసెను చేర్చి పొయిమీదనుంచి షర్బతు పాకముగ కాచి దించి యందు యేలకులచూర్ణము శొంఠిచూర్ణము ను దినుసుకు తులమువంతున చేర్చి దించి సీసాలోభద్రపర్చవలెను.

మాత్ర తులము మొదలు ఒకటిన్నర తులము వరకు.

గుణము.

రక్తమును శుభ్రపరచును. నరములకు బలమిచ్చును. కాళ్ళ విరేచనము చేయును.

37. సారస్వత పానీయము.

సరస్వతియాకును దంచి వడియకట్టిన రసము 30 పలములు, చీనాకలకండ 60 పలములు చేర్చి షర్బతు పాకముగ

కాచి యందు బోడతరము, శొంఠి, వసయు, చూర్ణములు చేసి రినుసుకు పలమువంతున వస్త్రగాలితముచేసిన చూర్ణము లనుచేర్చి మరియొకపాంగురానిచ్చి దించి సీసాలలో భద్రప రచవలెను.

మాత్ర తు 1 మొదలు 2 తులములవరకు.

గుణము.

కాలవిరేచనముజేయును హృదయమునకు, మెదడునకును బలముచేయును. బుద్ధిబలము నిచ్చును. నాలుకను పలచనగజే యును. కవిత్వధోరణిని బుట్టించును. వేయేల గంగాప్రవాహ మువలె వాణి జిహ్వాగ్రమున నృత్యము చేయుచుండును.

39. తియ్యాకంద పానీయము.

తియ్యాకందను దంచి తీసినరసమును వడపోసియుంచినది 30 పలములు, చీనాచక్కెరను 60 పలములు చేర్చి తేనెపా కముగకాచి యందు నల్లకల్వగడ్డల చూర్ణము 3 పలములను చేర్చి దించి సీసాలయందు భద్రపరచవలెను.

మాత్ర 2 పలములు మొదలు 3 పలముల వరకు.

గుణము.

మూలశంకలు హరించును. ఆసన రక్తస్రావములు కట్టు ను. వేహశాంతి చేయును.

39. శతావరి పానీయము.

శతావరి పచ్చిదియైన యెడల దంచి రసముదీసియు వొలిచి యీనెలుతీసిన యెండు చీలికలైనయెడల కషాయమును కాచియు వడియగట్టిన రసముగాని, కషాయముగాని 15 పలములు, 30 పలముల చీనాచక్కెరయు షర్బతుపాకముగ గాచి యందు పచ్చకర్పూరము కుంకుమపూవు, దినుసుకు తులమువంతున పన్నీరుతోనూరి యందుచేర్చి దించి సీసాలలో చేర్చి కార్కులు బిగించి యుంచవలెను.

మాత్రి అరపలము మొదలు పలమువరకు వలయు. పాలలో చేర్చి త్రాగవలెను.

గుణము.

ఇంద్రియమూటవలె యూరును. స్తంభనము పుష్టియు గలిగించును. పలచనైనశుక్లము గట్టిపఱుచును. శుక్లమేహము, పిష్టమేహములు హరించును. కాంతి నిచ్చును.

40. తేనె షర్బతు,

తేనె 60 తులములు శుభ్రమైననీళ్ళు 13 తులములున్ను కలిపి ప్రొయిమీదనుంచి క్రిందమంటవేయుచు నందు, శొంఠి, కలువంజీలు, లవంగాలు, రూమీమస్తకి, పుదీనా, అక్కలకర్రియు దినుసుకు తులమువంతున బాగుగ నలియగొట్టి పలచనిగుడ్డలోకట్టి యామూటను పైపాకములోవిడిచి కని

...బెట్టుచు పానీయపాకముగా వచ్చినపుడు దించి చల్లార్చి కార్కాగల సీసాలలో జాగ్రతచేయవలెను.

మాత్ర తులము మొదలు రెండు తులములవరకు సేవించవచ్చును.

గుణము.

అర్ధాంగవాతము, కంపవాతము, అజీర్ణము, మొదలగు శ్లేష్మరోగములును, పైత్యవికారములును హరించును.

41. బిల్వఫల పానీయము.

బాగుగపండిన మారేడుపండ్లను పగులగొట్టి లోపలి గుజ్జును తీసి 30 పలములను 30 పలముల నీళ్ళు మరుగుచుండగ పైగుజ్జును చేర్చి యుడికించి దించి చల్లార్చి బాగుగ పిసికి పిప్పిని పారవైచి వడియకట్టిన ద్రావకమునందు 30 పలముల చీనాచక్కెరను చేర్చి పొయిమీదనుంచి మరుగుచుండగనందు యాలకులు, లవంగములు, చలవమిరియాలు, చందనపుపొట్టు, దాల్చినియు దినుసుకొక తులమువంతున చూర్ణించి పాకమున జేర్చి తేనెపాకముగ వచ్చునపుడు దించి వడియకట్టి సీసాలలో చేర్చవలెను.

మాత్ర 1 తులము మొదలు 2 తులములవరకు.

గుణము.

పైత్యవికారములు, వికారికలు, మేహజ్వరములు లోనగునవి హరించును.

42. చంద్రకాంత షర్బతు.

చంద్రకాంత విత్తులు 1౦ పలములు దంచి 20 పలముల నీళ్ళలో కషాయమును కాచుచు అందు రేవలిచిన్ని, సోపు, నాగకేసరాలు, జీలకర్ర, కచ్చూరాలు, పటిక, సురాకారము, లవంగాలు, యాలకులు, కవిరియు జినుసుకు తులమువంతునచూర్ణించి చేర్చి షర్బతుపాకముగ వచ్చునప్పుడు దించి వడియకట్టి సీసాలో భద్రపర్చవలెను.

మాత్ర పావుతులము మొదలు అరతులము వరకు గి[illegible] శుద్ధోదకమున చేర్చి త్రాగవలెను.

గుణము.

సెగజాతులును, మేహ[illegible]గులును హరించును.

43. ప్రాచికపండ్ల షర్బతు.

ప్రాచికపండ్లు 10 పలములు మరుగునీళ్ళు 10 పలములలో చేర్చి బాగుగ పిసికి పిప్పిని పారవైచి యందు 20 పలములపంచదారను చేర్చి షర్బతుపాకముగ కాచి దించి వడకట్టి సీసాలోపోసి యుంచవలెను.

మాత్ర $\frac{1}{2}$ పలము మొదలు పలమువరకు.

గుణము-

విరేచనకారియగును. నోటికిరుచించును. అరుచిని అగ్నిమాంద్యమును బోగొట్టును.

44. అనాసపండ్ల షర్బతు.

బాగుగపండిన అనాసపండ్లను పైపెచ్చునుదీసి లోపలిప దార్థమును దంచి రసమునుపిండి వడియకట్టవలెను. ఆరసము 15 పలములు చీనాచక్కెర 30 పలములను చేర్చి షర్బతు పాకముగకాచి యందు యాలకుల చూర్ణమొక తులముచేర్చి మూతవేసి దించి సీసాలలోపోసి కారుకు బిగించవలెను.

మాత్ర 1 పలము మొదలు 2 పలములు.

గుణము.

ఈ షర్బతును వేసవికాలమున భోజనాంతరమున సేవించిన చలవచేయును. ఉష్ణదేహులకు చాలపనిచేయును. శీతలదేహులకు బాధించును. అరుచిని తొలగించును.

45. వాజీకర పానీయము.

శతావరి దుంపలు, పల్లేరువేళ్ళు తీటకపిందవిత్తులు, బీర విత్తులు, అడవిప్రత్తి విత్తులు, నీరుగొబ్బివిత్తులును, దినుసుకు 5 పలములవంతున దెచ్చి చితకగొట్టి 30 పలముల శుద్ధోదము లోచేర్చి కాచి వడపోసిన కషాయమును తిరుగ పాత్రయందు నుంచి యందు 50 పలముల చీనాచక్కెరనుచేర్చి షర్బతుపాకముగ కాచి దించి సీసాలలో భద్రపర్చవలెను.

మాత్ర 1 తులము మొదలు రెండు తులముల వరకు వాడవచ్చును.

గుణము.

ఈపానీయమును రాత్రి భోజనాంతమందున పలయునన్ని, ఆవుపాలతో సేవించుచుండిన లింగము వృద్ధిబొంది యనేక యువతులతో భోగించుశక్తి గలుగును. శుక్లమూరును. స్తంభించును.

45. కలకండ షర్బతు.

వాకుడు, ఉచ్చింత, ఏనుగపల్లేరు, నల్లేరు, ఉత్తరేణి, తిప్పతీగె, అవిశెచెట్టుబెరడు, వేపబెరడు, కరివేపబెరడు, ఉసిరికబెరడు, జీలకర, ధనియాలు, కరకాయలు, ఉసిరికెయొలుపు, ఓమము ను దినుసుకు 1 పలమువంతున 15 పలములు, 60 పలముల శుద్ధోదకము, కలకండ 40 పలములు.

చేయువిధము.

పైదినుసులను శుద్ధోదకమునచేర్చి నాల్గవవంతు మిగులునట్లు శ్లేష్మపైత్యములకును, ఎనిమిదవభాగము మిగులునట్లు శ్లేష్మవాతములకును పదునారవపాలు మిగులునట్లు ప్రినూతిమేహములకును కషాయముసుకాచి వడియకట్టి సోలెడు కషాయమును భగోణి (మూకుడు) లో బోసి పొయిమీదనుంచి యందు కలకండ నంశయుచేర్చి దీపాగ్నిని షర్బతుపాకముగకాచి కొరుకగల సీసాలలోబోసి భద్రపర్చవలెను.

మాత్రి అరతులము మొదలు తులమువరకు చేర్చవచ్చును.

గుణము.

ఈపానీయము శ్లేష్మపైత్య సంబంధమైన సంజురోగము లకును, శ్లేష్మవాతయుబ్బు రోగములకును. ప్రసూతి మేహరోగములకును ఉదయ సాయంకాలములయందు మండూరము నుగాని, లోహమునుగాని, తిక్షకర మండూరమునుగాని చేర్చి యిచ్చుచుండిన నివారణమగును. ఔషధములను చేర్పకున్నను పనిచేయును.

47. ఊకువిత్తుల షర్బతు.

ఊకువిత్తులు 3 పలములు, మిరియాలు 3 పలములు 16 పలముల శుద్ధోదకమునచేర్చి ఎనిమిదవ భంతునమిగులునట్లు కషాయమునుకాచి యందు 8 పలముల చక్కెరనుచేర్చి తేనెపాకముగ వండి వడపోసి సీసాలలో జాగ్రితచేయవలెను.

మాత్ర తులము మొదలు రెండుతులములవరకు.

గుణము.

ఈ షర్బతును ఆవునెయ్యికలిపి మూడుదినములు రెండు వేళల సేవించిన శూలలన్నియు హరించును.

48. తంగేడు షర్బతు.

నేలతంగేడు వేరుబెరడు, ఆకు, పువ్వు, కాయ, చిగురు, ఎట్టిని దినుసుకు రెండు పలములవంతున రోటనుదంచి, 20 పల

ములు మంచినీళ్ళలోవేసి 5 వ పాలుమిగులునట్లు కషాయము
ను కాచి వడియకట్టి యుంచవలెను.

మాత్రి పావుతులము మొదలు అరతులమువరకు తేనెలో
కలిపి సేవించవలెను.

గుణము.

మేహసంబంధమైన కడుపునొప్పులు హరించును. అతి
మూత్రములు కట్టును.

షరతులను శుద్ధోదకమునగాని పాలయందుగాని చేర్చి
త్రాగవలెను.

పానీయకల్పవల్లి.

సంపూర్ణము.